# విజయం-అపజయం

అంతర్ మార్గదర్శకత్వం ద్వారా జీవించేవాడు ఎల్లప్పుడూ విజయాన్ని సాధిస్తాడా అనే సందేహం మీకు కలగవచ్చు. ఎల్లప్పుడు విజయం సాధించడు, కాని అతను ఎప్పుడూ ఆనందంగా ఉంటాడు, విజయం పొందినా లేదా అపజయం పొందినా. అలాగే అంతర్ మార్గదర్శకత్వంలో జీవించని వాడు విజయం పొందినా కూడా ఎల్లప్పుడూ ఆనందంగా ఉండలేడు.

ఇక్కడ విజయం అనేది నిర్ణయించే ప్రమాణం కాదు, ఎందుకంటే విజయం అనేది అనేక విషయాల మీద ఆధారపడి ఉంటుంది. ఇక్కడ ఆనందంగా ఉండడం అనేదే నిర్ణయించే ప్రమాణం, ఎందుకంటే ఆనందం అనేది కేవలం మీ మీదనే ఆధారపడి ఉంటుంది కాబట్టి. ఇతరులు మీకు పోటి ఉండడం వలన మీరు అపజయాన్ని పొంది ఉండవచ్చు. మీరు అంతర్ మార్గదర్శకత్వంతో పనిచేస్తూ ఉంటారు, కాని మీ చుట్టూ ఉన్నవారు తెలివిగా, మోసపూరితంగా, ప్రణాళికా బద్ధంగా, కపటంగా, దౌర్జన్యంగా పని చేస్తూ ఉండవచ్చు.

అలాగే మీరు జన్మ తీసుకునేటప్పుడే తలరాత వ్రాసుకుని వస్తారు. ఆ తలరాతను ఎలా చెరిపి వేయాలనే విషయాన్ని కూడా మీరు సాధన చేయడం ద్వారా నేర్చుకోవాలి.

ఎందుకంటే తలరాత ప్రభావమే అధికంగా ఉంటుంది కనుక మీరనుకున్నది సాధించలేరు. అలాగే తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచారని అంటారు. కనుక మీరు కోరుకున్నది మీ దైవం కూడా అంగీకరిస్తేనే మీరనుకున్నది సంభవమౌతుంది. కనుక మీలోపల కూడా ఎన్నో అడ్డులున్నాయనే విషయాన్ని గ్రహించండి.

ఇలా విజయం అనేది అనేక విషయాల మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి మీ సామర్థ్యానికి మరియు నైపుణ్యానికి, విజయాన్ని ప్రమాణంగా తీసుకోకుండా, ఆనందాన్ని ప్రమాణంగా తీసుకోండి. నా టాలెంట్ చూసావా, నేను సమస్యలలో ఉన్నప్పుడు కూడా ఆనందంగా ఉన్నానని మీకు మీరే చెప్పుకోండి.

ఉదాహరణకు, మీరు అనుకున్నది సాధించినప్పుడు విజయాన్ని పొందారని అనుకుంటారు. మీరు వ్యాపారం చేస్తున్నారనుకోండి. అప్పుడు మీరు అనుకుంటారు రోజు నేను కనీసం 5000 రూపాయలు సంపాదించాలని. మీరు అనుకున్న దానికంటే తక్కువగా సంపాదిస్తే దుఃఖానికి లోనౌతారు. అలాగే అనుకున్న దానికంటే ఎక్కువ సంపాదించినా కూడా కొద్ది సేపు సంతోషంగా ఉన్నా కూడా, ఆ తర్వాత టెన్షన్‌కు గురౌతారు.

ఎందుకంటే రేపు ఇదే విధంగా సంపాదించగలుగుతానా లేదా అనే సందిగ్ధంలో మీరు ఉంటారు కనుక. ఇలా జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలో మీరు ఎన్నో అనుకుంటారు, అవన్నీ నెరవేరాలని కాంక్షిస్తారు. కాని ఇప్పటి వరకూ ఎవరికీ కూడా అనుకున్నవన్నీ జరగలేదు. కాబట్టి జయాపజయాలు, కష్ట-సుఖాలు అందరి జీవితంలో ఉంటాయనే వాస్తవాన్ని అంగీకరించండి. చాలామంది కష్టం వచ్చినప్పుడు క్రుంగిపోతారు, సుఖం వచ్చినప్పుడు ఎగిసిపడతారు. ఇలా కాకుండా ఎప్పుడూ ఆనందంగా ఉండాలంటే, దానికి పరిష్కారం కష్ట-సుఖాలలో, జయాపజయాలలో, లాభ-నష్టాలలో ఏది సంభవించినా ఎల్లప్పుడూ ఆనందంగా ఉండడం.

కాబట్టి ప్రాపంచికపరమైన దృష్టి కోణంలో చెప్పాలంటే, అంతర్ మార్గదర్శకత్వంలో ఉంటే మీరు ఎప్పుడూ విజయాన్ని పొందరని. కాని ఆధ్యాత్మిక దృష్టి కోణంలో చెప్పాలంటే, మీరు ఎప్పుడూ విజయాన్ని పొందుతారని. ఆధ్యాత్మికతలో ఆనందమే విజయానికి ప్రమాణంగా ఉంటుంది, మీకు బాహ్యంగా సమస్యలు ఉన్నాయా లేవా, విజయాన్ని పొందారా లేక అపజయాన్ని పొందారా అనే విషయాలు ముఖ్యం కాదు, మీరు ఎల్లప్పుడూ ఆనందంగా ఉండడమనేదే ముఖ్యం.

ప్రపంచం మిమ్మల్ని అపజయానికి ప్రతినిధిని చేసినా, లేదా ప్రపంచం మిమ్మల్ని హీరోని చేసి జయానికి ప్రతినిధిని చేసినా, మీకు ఎలాంటి తేడా ఉండదు. ఏమి జరిగినా మీరు ఎప్పుడూ ఆనందంగా ఉంటారు. కాబట్టి నా దృష్టిలో ఆనందమే విజయం. మీరు ఆనందమే విజయమని అర్థం చేసుకోగలిగితే, అప్పుడు నేను అంటాను అంతర్ మార్గదర్శకత్వంలో మీరు ఎప్పుడూ విజయం సాధిస్తారని.

కాని మీరు నేను ఆరోగ్యంగా ఉంటేనే ఆనందంగా ఉంటాను, నువ్వు లేకుంటే నేనుండలేను, విజయాలు సాధిస్తేనే నాకు విలువ ఉంటుంది, నాకు ఉద్యోగం వచ్చిన తర్వాతే నేను ఆనందంగా ఉంటాననే దృక్పథంతో జీవిస్తే, మీరు ఎన్ని సాధించినా తప్పకుండా మీరు బలహీనులౌతారు, తప్పకుండా బాహ్య విషయాలే మిమ్మల్ని డామినేట్ చేస్తాయి. అంటే ఇక్కడ మీకు మానసిక అంగవైకల్యం ఉన్నట్టు, ఎందుకంటే మీ ఆనందం మీ మీద కాకుండా వంద శాతం కేవలం బాహ్య ప్రతిభ మీదే, ఇతరుల మీదే ఆధారపడి ఉంది.

అయినప్పటికీ చాలా మందికి ఆనందం అనేది విజయం కాదు, విజయం అంటే మరేదో. అది దుఃఖం కూడా కావచ్చు. మీకు దుఃఖాన్ని కలిగిస్తుందని తెలిసినప్పటికీ, మీరు విజయం కోసం

తహతహలాడుతారు. ప్రాపంచికంగా విజయాన్ని పొందినవారు కూడా నాకు దుఃఖ పూరితంగానే కనబడుతున్నారు, ఎందుకంటే ఆ విజయం ద్వారా వారికి ఎన్నో కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి కనుక. ఇలాంటి వారు నా దగ్గరకు వచ్చి, నా సలహాలను తీసుకుంటూ ఉంటారు. ఇక ప్రాపంచికంగా అపజయాలను పొందుతున్న వారి గురించి చెప్పనవసరమే లేదు.

అలాగే సంపన్నులు కూడా దుఃఖంలో ఉన్నారని తెలిసి కూడా, చాలా మంది ప్రస్తుత స్థితితో సంతృప్తి చెందకుండా సంపదను మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. ఎంత దుఃఖం కలిగినా పర్వాలేదు, వారికి విజయం సాధించడమే ముఖ్యం. కాబట్టి ప్రాపంచికమైన వారికి విజయం అంటే ఏమిటి? వీరికి విజయం అంటే అహాన్ని తృప్తి పరుచుకోవడమే గాని ఆనందం పొందడం కాదు. కేవలం ప్రజలచే విజయాన్ని సాధించావని పొగిడించుకోవడం కోసమే వీరు ఆరాటపడుతూ ఉంటారు.

మీరు విజయం సాధించడం కోసం అన్నీ కోల్పోయి ఉండవచ్చు - మీ ఆత్మను, మీకు ఆనందాన్నిచ్చే అమాయకత్వాన్ని, ప్రశాంతతను, నిశ్శబ్దాన్ని, ఇలా మీ దైవానికి దగ్గరకు చేర్చే అన్నింటిని కోల్పోయి ఉండవచ్చు,

కాని సంఘం చెబుతుంది మీరు విజయాన్ని సాధించారని. ప్రపంచానికి, అహం తృప్తి పరచుకోవడమే విజయం అంటే. కాని నా దృష్టిలో ఆనందంగా ఉండడమే విజయం అంటే. నా గురించి ఎవరికైనా తెలుసా లేదా అనేది ముఖ్యం కాదు. నేను ఎలా ఉన్నా ఆనందంగా ఉంటే, అదే నా దృష్టిలో అన్నింటికంటే ఉన్నతమైన విజయం.

కాబట్టి ఈ తేడాను గుర్తుపెట్టుకోండి, ఎందుకంటే కేవలం ప్రపంచంలో విజయాన్ని పొందడానికే, చాలా మంది అంతర్ మార్గదర్శకత్వాన్ని కనుక్కొని అందులో ఉండాలని అనుకుంటారు కనుక. కాని అలాంటి వారికి అంతర్ మార్గదర్శకత్వం అనేది నిరాశను, నిరుత్సాహాన్ని, ఆశాభంగాన్ని కలుగజేస్తుంది. అసలు ముందు వారు అంతర్ మార్గదర్శకుడిని కనుక్కోలేరు, ఒకవేళ వారు కనుక్కోగలిగినా, వారు దుఃఖంలోనే ఉంటారు. ఎందుకంటే వారి లక్ష్యం ప్రపంచం యొక్క గుర్తింపు, అహం తృప్తే గాని ఆనందం కాదు కనుక.

ఇక్కడ అంతర్ మార్గదర్శకత్వం ద్వారా మీరు ప్రాపంచికంగా విజయాలు సాధించరని నేను చెప్పటం లేదు. అలాగే విజయానికి విలువ లేదని దానిని తిరస్కరించమని చెప్పటం లేదు. దానికి ఉండవలసిన స్థానం దానికి ఉంది. కాని అదొక్కటే సరిపోదని చెబుతున్నాను.

ఇక్కడ నేను కేవలం ఆనందంతో కూడిన విజయాలను సాధిస్తారని చెబుతున్నాను. అలాగే మీ దైవం యొక్క సహకారం లభించినప్పుడే విజయాలు సాధిస్తారని చెబుతున్నాను. అంటే విజయం ఆధారిత చైతన్యం నుంచి ఆనందం ఆధారిత చైతన్యం వైపు మిమ్మల్ని తీసుకెళ్ళాలనేదే నా ఉద్దేశం. జయాపజయాలనేవి చీకటి వెలుగులాంటివి. అవి వస్తూ-పోతూనే ఉంటాయి. అపజయాన్ని అర్ధం చేసుకుని దానికి తగ్గట్టు మీలో మార్పుచేసుకుని, ఆనందం ఆధారిత చైతన్యంలోకి ప్రవేశించిన వెంటనే మీ అర్హతకు తగ్గ ఫలితం మీకు లభిస్తుంది.

కనుక ఆత్మతో ఉంటే మీరు అంతర్ ప్రపంచంలో ఎప్పుడూ విజయాన్ని సాధిస్తారు. అశాశ్వతమైన వాటితోనే లేదా ప్రాపంచికంలోనే ఉండాలనుకుంటే, తెలివైన వారిని, పోటీతత్వం గల వారిని, అసూయపరులను, అన్యాయంగా వ్యవహరించేవారిని అనుసరించండి. అప్పుడు మీరు ఈ మొత్తం ప్రపంచాన్ని గెలవవచ్చు, కాని మిమ్మల్ని మీరు, మీలోని శాశ్వతమైన దైవాన్ని కోల్పోతారు. కాబట్టి మీరు కేవలం ఈ ప్రపంచంలోనే ఏదైనా పొందాలనుకుంటే, అంతర్ మార్గదర్శకత్వం యొక్క మాటను వినకండి.

కాబట్టి మనసులో స్పష్టతను తెచ్చుకోండి, విజయం ఆధారిత

చైతన్యంలో ఉండకండి. విజయం అనేది పెద్ద అపజయం ఈ ప్రపంచంలో. కాబట్టి విజయం సాధించాలని ప్రయత్నించకండి లేకుంటే మీరే అపజయం అయిపోతారు. బాహ్య ప్రతిభ మీద ఆధారపడని ఆనందంలో ఎల్లప్పుడూ ఉండాలంటే ఏం చేయాలనే దాని గురించి ఆలోచించండి. ఆ తర్వాతే మీ జీవితంలో అద్భుతాలు జరుగుతాయి.

** ఈ లింక్‌ని క్లిక్ చేసి ఆడియోలు వరుసగా వింటే మరియు టాపిక్స్ చదివితే, మీకు న్యూఎనర్జీ-అద్వైతం కాన్సెప్ట్ స్పష్టంగా అర్థమవుతుంది. http://darmam.com/important-topics.html

**విరాళాలు**

ఈ న్యూ ఎనర్జీ కాన్సెప్ట్‌ను ఆచరించి లబ్ధి పొందినవాళ్ళు, మరెవరైనా విరాళాలు ఇవ్వదల్చుకుంటే, ఈక్రింద చెప్పిన బ్యాంక్ ఎకౌంట్‌లో డబ్బులు వేయగలరు. మీ సహాయం న్యూ ఎనర్జీ జ్ఞానాన్ని చాలామందికి పంచడంలో మాకు ఉత్తేజాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తుంది. A/C Detalis: P.Sreedhar, SBI A/C No: 30603897922, Branch: Hanumakonda, IFSC Code: SBIN0003422. Mobile No: 9390151912. This number also has GooglePay and PhonePe.